

# నవభూమి

## పాలమూరు

అనుబంధం

11 మార్చి ,2025 మంగళవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


# ఎట్టకేలకు..

**అచ్చంపేట, నవభూమి :** దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికుల్లో ఆదివారం ఒకరి మృతదేహం లభ్యమైంది. టన్నెల్ లోపల టీబీఎం మిషన్ ముందుభాగంలో జీరో పాయింట్ వద్ద డీ-2 ప్రదేశంలో టీబీఎం మిషన్ పక్కనే మట్టిలో కూరుకుపోయి పూర్తిగా కుళ్లిపోయి నుజ్జునుజ్జుగా మృతదేహం మారిందని అధికారులు చెబుతున్నారు. శనివారం రాత్రి షిఫ్టులో రెస్క్యూ ఆపరేషన్ కోసం టన్నెల్‌లోకి వెళ్లిన బృందం మృతదేహాన్ని గుర్తించారు.మృతదేహం చేతికి ఉన్న గడియారం గుర్తుపట్టి రాబిన్ కంపెనీకి చెందిన టీబీఎం మిషన్ ఆపరేటర్ గురుప్రిత్‌సింగ్‌గా అధికారులు నిర్ధారించారు. సా యంత్రం టన్నెల్ నుంచి బయటకు తీసిన మృతదేహాన్ని అంబులెన్స్‌లోకి ఎక్కించారు. అక్కడి నుంచి అంబులెన్స్‌లో నేరుగా నాగర్‌కర్నూల్ దవాఖానకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం గురుప్రీత్‌సింగ్ కుటుంబసభ్యులను పిలిపించి మృతదేహాన్ని గుర్తుపట్టి అప్పగించనున్నారు.కుటుంబ సభ్యులు గుర్తుపట్టకుండా అనుమానంగా ఉంటే ఫొరెన్సిక్ టెస్టుకు పంపించనున్నారు.పోలీసుల పంచనామా ఇతర అనేక ఫార్మాలిటీలు పూర్తయితే సోమవారం కుటుంబ సభ్యులు ఒప్పుకుంటే మృతదేహన్ని పంజాబ్‌కు తరలించనున్నారు. గురుప్రీత్‌సింగ్ సొంత గ్రామానికి వెళ్లాలంటే ఇక్కడి నుంచి దాదాపు 3వేల కిలోమీటర్లు వరకు వెళ్లాల్సి ఉంటుంది. 12 సంస్థలకు చెందిన రెస్క్యూ బృందా లు 16రోజులుగా కష్టపడి గురుప్రిత్‌సింగ్ మృతదేహాన్ని బయటకు అతికష్టం మీద బయటకు తీశారు. అయితే టన్నెల్ లోపల టీబీయం మిషన్ ముందుభాగం నుంచి కొంత దూరం వరకు మృతదేహాలు కొట్టుకొచ్చినట్లు రెస్క్యూ బృందాలు తెలిపాయి. క్యాడవర్ డాగ్స్ గుర్తించిన డీ-2 ప్రదేశంలో శవం లభ్యంకావడంతో మిగిలిన మృతదేహాలు కూడా అక్కడే ఉండొచ్చని సహాయక చర్యలు చేపడుతున్నారు.157 మంది రెస్క్యూ బృందంతో సహాయక చర్యలు..టన్నెల్‌లో ఒకరి మృతదేహం బయటపడడంతో అధికారులు రిస్క్యూ ఆపరేషన్ వేగవంతం చేశారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్ నేతృత్వంలో రక్షణ, సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర, కేంద్ర విపత్తు ని ర్వహణ సంస్థ లు, ఎన్‌జీఆర్ఐ, డాగ్‌స్వాడ్ అన్ని బృందా లు ప్రమాద సంఘటనలో జాడ తెలియకుండాపోయిన మిగిలిన కార్మికులు, ఇంజినీర్ల కోసం అహర్నిశలు అవిశ్రాం త కృషి చేస్తున్నాయి.కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ నిర్మాణ సంస్థ జయప్రకాశ్ కంపెనీ ప్రతినిధి ప్రవీణ్‌సింగ్ టన్నెల్ వద్ద పరిస్థితులపై సమీక్షించారు. కేరళ నుంచి వచ్చిన బెల్జియం నెలోనాయిస్ జాతికి చెందిన రెండు డాగ్స్ మాయ, మర్ఫీలను టన్నెల్‌లోకి పం పించారు. కుక్కలతోపాటు 157మంది కార్మికులు, సాంకేతిక నిపుణులు రెస్క్యూ ఆపరేషన్‌కు వెళ్లాయి. ప్రమాద స్థలం వద్ద నీరు, బురదలను దాటుకొని ముందుకు వెళ్లేందుకు దుంగల ను సైతం ఏర్పాటు చేశారు.జీరో పాయింట్ వద్ద 50మీటర్లు ప్రమాద ఘంటికలు కావడంతో అక్కడికి వెళ్లేందుకు రెస్క్యూ సిబ్బంది ప్రాణాలకే ముప్పు ఉందని భావిస్తున్నారు. అక్కడ పరిస్థితి బాగాలేదు. ఒకవేళ మృతదేహాలు ప్రమాదకర ప్రదేశాల్లో ఉండి ఉంటే అక్కడ మృతదేహాలు వెలికితీయడం సాధ్యం కాకపోవచ్చు. సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ బైద్య మాట్లాడుతూ టన్నెల్ లోపల కష్టపడి గురుప్రిత్‌సింగ్ మృతదేహాన్ని వెలికితీశామన్నారు. ఎన్‌డీఆర్ఎఫ్, రైల్వే, ఇతర బృందాల సహకారంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. డాగ్స్ చూపించిన మరో ప్రదేశంలో తవ్వకా లు జరపడానికి ఇబ్బందిగా ఉందన్నారు. నీళ్లు భారీ గా ఊబికి వస్తుండడంతో డాగ్స్ గుర్తించేందుకు అ నుకూలించడం లేదన్నారు. మృతదేహం లభించిన ప్రదేశం నుంచి కొంతదూరం వర కు తవ్వకాలు జరుపుతున్నామన్నారు. మిగిలిన మృతదేహాలు కూడా లభిస్తాయని ,12గంటలు శ్రమించి టీబీఎం మిషన్ కట్ చేసి బాడీని బయటకు తీశామని అన్నారు.గురుప్రీత్‌సింగ్‌కు నివాళులర్పించిన సింగరేణి కార్మికులు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో మృతి చెందిన టీబీఎం మిషన్ ఆపరేటర్ గురుప్రీత్‌సింగ్‌కు సింగరేణి రెస్క్యూ సిబ్బంది నివాళు లర్పించారు. గురుప్రీత్‌సింగ్ మృతదేహం కనిపించినప్పటి నుంచి బయటకు తీసేందుకు దాదాపు 12గంటల పాటు శ్రమించి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతదేహం బురద, టీబీఎం మిషన్ మధ్యలో చిక్కుకొని నుజ్జునుజ్జుగా మారడంతో తీయడానికి ఇబ్బంది పడ్డారు. మృతదేహం బయటకు తీసిన తర్వాత టన్నెల్‌లోనే ప్యాకింగ్ చేశారు. లోకోట్రైన్ ద్వారా బయటకు తీసుకొచ్చారు. మృతదేహాన్ని అంబులెన్స్‌లో ఎక్కించేటప్పుడు సింగరేణి కార్మికులు జోహర్ గురుప్రీత్‌సింగ్ అంటూ నినాదాలు చేస్తూ నివాళు లర్పించారు.





### కాంగ్రెస్‌లో ఉన్నా

# గుర్తింపు లేదు



**ఉప్పునుంతల, నవభూమి :** అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో ముసలం నెలకొన్నది. అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం తీవ్రంగా శ్రమించిన నాయకులు, శ్రేణులకు గెలిచిన తర్వాత పార్టీ లో గుర్తింపు లేకుండా పోయిందని పార్టీ క్యాడర్ చర్చించుకుంటున్నారు. పార్టీలో పాత, కొత్త అనే చర్చలు జరుగుతున్నాయి. కొత్తవారికే ప్రాధాన్యత ఇస్తున్నారని సీనియర్లను పట్టించుకునే పరిస్థితి లేదని కొందరు నాయకులు బహిరంగంగానే పెదవి విరుస్తున్నారు. కాంగ్రెస్‌లో ఎవరిని కదిలించినా అసంతృప్తితోనే కనిపిస్తున్నారు. ఉప్పునుంతల మండలం మామిళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ లక్ష్మమ్మ రాజల్‌రావు నా యకుడు ప్రభాకర్‌రావు కాంగ్రెస్ పార్టీని వీడారు. ఆదివా రం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ భర్త, సీనియర్ నాయకుడు రాజల్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో లేనప్పుడు పార్టీకోసం అన్ని విధాలా కష్టపడి పనిచేసిన వారికి ఎలాంటి గుర్తింపు లేదన్నారు.మధ్యలో వచ్చిన వారికి నామినేటేడ్ పదవులు కట్టబెడుతూ పార్టీని నమ్ముకున్న వారికి అన్యాయం చేస్తున్నారని మండిపడ్డా రు. గతేడాది మామిళ్లపల్లి ఆలయ చైర్మన్‌గా తాత్కాలికం గా పనిచేశానని, ఏకపక్షంగా ఆలయ చైర్మన్ పదవి వేరే గ్రా మస్తులకు కట్టబెట్టారన్నారు. పార్టీ కోసం, ఆలయం అభివృద్ధి కోసం సొంతంగా రూ. లక్షలు ఖర్చు చేశానన్నారు. సంబంధం లేని వారికి డైరెక్టర్ పదవులు కట్టబెట్టి కాంగ్రెస్ కొత్త ఆచారం తీసుకొచ్చిందని, ఒంటెద్దు పోకడలు నచ్చక కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్త రవీందర్‌రావు, మామిళ్లపల్లి మాజీ స ర్పంచ్ దామోదర్, రామస్వామిగౌడ్, మురళీధర్‌రావు ఉన్నారు.

# ఏడుగురి ఆచూకీ కోసం..



# భక్తుల కోసం మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ



**పెద్దమందడి, నవభూమి :** వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి ఆలయం దగ్గర మరుగుదొడ్ల నిర్మాణానికి ఇవాళ ఆలయ కమిటీ చైర్మన్ రాధాకృష్ణ, ఆలయ అర్చకుడు భాస్కర్ శర్మలు గ్రామస్తులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు ఉన్నాయని స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఎన్ఆర్ఈజీఎస్ నుండి రూ.2 లక్షల 10 వేలు గ్రామపంచాయతీ నుండి 90 వేల రూపాయలను నిధుల నుండి ఇప్పించడం జరిగిందిన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులతోపాటు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాధాకృష్ణ, పూజారి భాస్కర్ శర్మ, గ్రామస్తులు సింగిల్ విండో డైరెక్టర్ నరేష్, పుల్లన్న యాదవ్, ప్రవీణ్ రెడ్డి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలకు రూ. లక్ష విరాళం అందజేసిన హరికిషన్ నాయక్



**వెల్దండ నవభూమి :** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి, శివాలయాలకు రంగులు వేయడానికి సోమవారం కాంగ్రెస్ యువ నేత మూడవత్ హరి కిషన్ నాయక్ రూ.లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా సోమవారం గ్రామస్తుల సమక్షంలో ఆలయ నిర్వహకులకు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా హరికిషన్ నాయక్ మాట్లాడుతూ.. భవిష్యత్‌లో కూడా ఆలయ అభివృద్ధి కోసం తన వంతుగా తోడ్పాటు అందిస్తానని అన్నారు. అనంతరం హరి కిషన్ నాయక్‌ను ఆలయ నిర్వాహకులు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రౌతు బాల కిష్టయ్య గౌడ్, యాదయ్య, పర్వతాలు, వడ్ల యాదయ్య, గూళ్ళ జంగయ్య, కొంగల్ల జంగయ్య, రౌతు రాజన్న గౌడ్, దుబ్బ వెంకటయ్య, మల్లేష్ ముదిరాజ్, రమేష్ ముది రాజ్ పడకంటి వెంకటేష్, చంద్ర శేఖర్, సురేష్ రెడ్డి, శివశంకర్, వంశీకృష్ణ, శ్రీశైలం, సుభాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**మహబూబ్‌నగర్ నవభూమి** మరికల్ పట్టణ అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఇవాళ ఎస్సీ కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గూప నర్సిములు, ఉపాధ్యక్షుడిగా సీమ గోపాల్ ఎన్నికయ్యారు. సంఘం ప్రధాన కార్యదర్శిగా సీమ ఆనంద్, కార్యదర్శిగా కొండేటి రాజు, కార్యవర్గ సభ్యులుగా సీమ రాఘవేంద్ర, సీమ విజయ్, గూప వెంకటేష్, కొండేటి పవన్ కుమార్, గూప నర్సిములు, సీమ రాము, కొండేటి తిరుమలేష్, సీమ అశోక్, సీమ చింటు కుమార్, నల్లగాండ్ల బాలు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సలహాదారులుగా జోగు రామస్వామి, సీమ బాలకృష్ణ, కొండేటి తిరుమలయ్య, సీమ శివకుమార్, సీమ మసన్న, గూప కుర్మయ్య, కావాలి బాలరాజ్, గడ్డమిది చెన్నయ్య, సీమ కమల్ కుమార్ ఎన్నుకోవడం జరిగింది. గూప నర్సింహులు ఎన్నిక పట్ల పలువురు వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గూప నరసింహులను ఘనంగా సన్మానించారు.

### ఏడుగురి ఆచూకీ కోసం.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో

# కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్









**అచ్చంపేట, నవభూమి :** దోమల పెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో 17వ రోజు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నది. ప్రమాదంలో చిక్కుకున్న ఏడుగురి కోసం రెస్క్యూ సిబ్బంది తమ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. %ూాదీజ% టన్నెల్ సహాయక చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ప్రగాఢ సంతాపం ప్రకటించారు. డిజాస్టర్ అండ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ,సోమవారం %ూాదీజ% టన్నెల్ ఆఫీసులో డిజాస్టర్ అండ్ మేనే స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ర్యాట్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే, కేరళకు చెందిన కడావర్ డాగ్స్ స్క్వాడ్, సహాయక చర్యల్లో పాల్గొంటున్న విభాగాల అధికారులు హాజరయ్యారు. వేగంగా ముగించాలని.. ఈ సమావేశంలో ఆదివారం జరిగిన సహాయక చర్యలను సమీక్షించి, పంజాబ్ రాష్ట్రానికి చెందిన గురుప్రీత్ సింగ్ మృతదేహాన్ని వెలికితీసిన సహాయక బృందాలను అభినందించారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన సహాయక చర్యలను మరింత వేగంగా, సమర్థవంతంగా కొనసాగించాలని సూచించారు. సహాయక బృందాలు పూర్తిస్థాయిలో పాల్గొని పనులను వేగంగా ముగించాలని ఆదేశించారు. ఈ దుర్ఘటనలో గురుప్రీత్ సింగ్ మృతి చెందడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , గురుప్రీత్ సింగ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ప్రభుత్వం మృతుని కుటుంబానికి 25 లక్షల రూపాయల నష్టపరిహారం ప్రకటించారని తెలియజేశారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యల నిర్వహణ కోసం అవసరమైన అన్ని రకాల వనరులను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. టన్నెల్ ప్రాంతానికి సహాయక బృందాలు సులభంగా చేరుకునేందుకు వాహన సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. సహాయక చర్యల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది నిరంతరాయంగా పని చేయడానికి అవసరమైన వసతు%ఖుఖు-ఖుఅ% అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. సహాయక చర్యల్లో పాల్గొంటున్న అధికారులకు, సిబ్బందికి పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. టన్నెల్ వద్ద సహాయక సిబ్బంది అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. సహాయక చర్యల్లో పాల్గొనే బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని వివరించారు.

### అధిక సాంద్రత పద్ధతిలో

# పత్తి పంట సాగు చేయాలి

**నాగర్ కర్నూల్ నవభూమి** అధిక సాంద్రత పద్ధతిలో పత్తి పంటను సాగు చేస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. ఇవాళ నాగర్ కర్నూల్ జిల్లాలోని బిజీనేపల్లి మండలం పాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొన్న రైతుల కోసం శాస్త్రవేత్తల సమక్షంలో కిసాన్ మేళా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాసంగి వేరుశనగ, వరి, మొక్కజొన్న, మినుము పంటలపై అవగాహన కార్యక్రమాలు, వివిధ వ్యవసాయ అంశాలపై నమూనాల ప్రదర్శనలు, ఆధునిక వ్యవసాయ యంత్రాల డెమో ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అదనంగా అధిక సాంద్రత పత్తి సాగుపై రైతులు, శాస్త్రవేత్తలతో వివరణాత్మక చర్చ కార్యక్రమం కూడా ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని రైతులకు సూచిస్తూ.. వివిధ కంపెనీల స్టాల్స్‌ను సందర్శించారు. ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఇలాంటి కిసాన్ మేళా కార్యక్రమాలు రైతులకు ఆధునిక సాంకేతికత పరిచయం కల్పించి, వ్యవసాయ రంగంలో నూతన మార్పులు తీసుకురావటానికి ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి, శాస్త్రవేత్తలు, పలు రకాల విత్తన కంపెనీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని, రైతులకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఆర్ సుధాకర్, కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, రైతులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.





## కేసీఆర్ పాలనలోనే అన్నివర్గాల అభ్యున్నతి



**పాన్‌గల్, నవభూమి :** పదేండ్ల కేసీఆర్ పాలనలోనే అన్నివర్గాల ప్రజలకు మేలు చేకూరిందని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని సూరారంలో తెల్లరాళ్లపల్లి తండా కు చెందిన 100మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీరం మాట్లాడుతూ ఎలాగైనా అధికారంలోకి రావాలని అమలుకు సాధ్యం కాని హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను అధికారంలోకి వచ్చాక నిండా ముంచిందన్నారు.ఆరు గ్యారెంటీలతోపాటు రైతు, యువ, బీసీ డిక్లరేషన్లను ప్రకటించి, ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి బాగాలేదని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. రైతుభరోసా, రూ.2లక్షల రుణమాఫీ, సాగు, తాగునీటిని అందించడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి తిరగడానికే సమయం సరిపోవడం లేదని, రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ బంధం కొనసాగుతుందని ఆరోపించారు. మాదిగలు, మాదిగ ఉపకులాలపై బీఆర్ఎస్ చిత్తశుద్ధితో పనిచేసిందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రంగినేని అభిలాశ్‌రావు, మాజీ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌నాయక్, నాయకులు కిషన్‌నాయక్, చక్రీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఎస్‌కు స్వల్పంగా ఇన్‌ఫ్లో

**అయిజ, నవభూమి :** కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్టకు ఇన్‌ఫ్లో స్వల్పంగా ప్రారంభమైంది. టీబీ డ్యాం నుంచి ఆర్డీఎస్, కేసీ కెనాల్ జాయింట్ ఇండెంట్ నీటిని ఈ నెల 5న కర్ణాటకలోని ఎల్ఎల్‌సీ ప్రధానకాల్వ గుండ్లకేరీ సమీపంలోని ఎస్కేప్‌ల 4వేల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. తుంగభద్ర నదిలో ఐదు రోజులపాటు ప్ర వహిస్తూ ఆదివారం సాయంత్రం ఇన్‌ఫ్లో ఆర్డీఎస్ ఆనకట్టకు స్వల్పం గా చేరుతున్నది. ఉమ్మడి నీటి వాటా నీళు ఆర్డీఎస్ ఆనకట్టకు చేరు తుండటంతో ఆనకట్టలో నీటి మట్టం క్రమేపీ పెరుగుతున్నది.ఆర్డీ ఎస్, కేసీ కెనాల్ ఉమ్మడి ఇండెంట్‌లో భాగంగా చివరి నీటి వాటా 2.6టీఎంసీల నీటిని ఈ నెల 13 వరకు ఇండెంట్‌ను విడుదల చేయ నున్నారు. రోజుకు 4వేల క్యూసెక్కుల చొప్పున టీబీ బోర్డు విడుదల చేస్తోంది. ఎల్ఎల్‌సీ కాల్వ ద్వారా విడుదల చేస్తున్న నీళ్లు ఆర్డీఎస్ ఆనకట్టకు చేరుతున్నది. దీంతో సోమవారం ఉదయం వరకు ఆర్డీఎస్ ఆనకట్టపై ఓవర్ ఫ్లో అయ్యే అవకాశం ఉంటుందని ఆర్డీఎస్ ఈఈ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆనకట్టకు వచ్చిన నీళ్లను వచ్చినట్లే ఆర్డీఎస్ ప్రధానకాల్వకు నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయన పేర్కొ న్నారు. ఆర్డీఎస్ ఆయకట్టుకు అందించేందుకు చర్యలు తీసుకుం టున్నట్లు ఆయన వెల్లడించారు. ఆర్డీఎస్ ఆనకట్టకు నీరు చేరడంతో రైతులు ఊపిరి పీల్చుకుంటున్నారు. పంటలు ఎండుతాయోనని ఆందోళనలో ఉన్న రైతులు నీటి చేరికతో సంతోషంతో ఉన్నారు.టీబీ డ్యాంలో నీటి నిల్వ..కర్ణాటకలోని తుంగభద్ర డ్యాంలో నీటి నిల్వ 26.454 ఉండగా, అవుట్‌ఫ్లో 10,040 క్యూసెక్కులు ఉంది. 105.788 టీఎంసీల గరిష్ఠ సామర్థ్యం కలిగిన టీబీ డ్యాంలో ప్రస్తుతం 26.454 టీఎంసీల నీటి నిల్వ ఉంది. 1,633 అడుగుల పూర్తిస్థాయి నీటి మట్టానికి గాను, ప్రస్తుతం 1,603.54 అడుగులు ఉన్నట్లు టీబీ బోర్డు సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు.



### పేరుకే పైలెట్ ప్రాజెక్టు.. అమరగిరిలో

# చెంచుల ఇండ్లకు కరెంట్ కట్



**కొల్లాపూర్, నవభూమి :** నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక కేంద్రానికి ఎనిమిది కిలోమీటర్ల సమీపంలో ఉన్న కుగ్రామమైన అమరగిరిని సంక్షేమ పథకాలను 100% అమలు చేసేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంచుకున్నారు. జనవరి 23న గ్రామంలో గ్రామ సభ నిర్వహించి గ్రామంలోని ప్రజలందరికీ వారి అర్హత ఆధారంగా ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని.. అందుకోసమే మండలంలో మీ గ్రామాన్ని ఎంపిక చేసుకున్నామని గ్రామ ప్రజలకు అధికారులు గ్యారెంటీ ఇచ్చారు.కానీ ఆచరణలో ఏ ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేకపోయారు. నియోజవర్గంలోనే అతి స్వల్ప జనాభా ఉన్న గ్రామం కూడా ఇదే. గ్రామంలో కేవలం 271 ఓట్లు మాత్రమే ఉన్నాయి. 110 ఇండ్లు ఉన్నాయి. గ్రామం మొత్తం మీద 22 ఎకరాల పట్టా భూమి మాత్రమే ఉంది. ఈ గ్రామాన్ని ప్రణాళిక బద్ధంగా ఎంపిక చేసుకున్నా పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేయలేకపోయింది.సోమవారం నమస్తే తెలంగాణ బృందం సంక్షేమ పథకాలకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకున్న అమరగిరి గ్రామాన్ని సందర్శించింది. గ్రామంలో కనీసం మౌలిక సౌకర్యాలు కూడా లేకపోవడం సంగతి అటు ఉంచితే.. ఉన్న కొద్ది జనాభాకు కూడా సంక్షేమ పథకాలను అందించలేక ప్రభుత్వం విఫలమైనట్లు గ్రామస్తులు తెలిపిన అభిప్రాయాల ద్వారా అర్థమవుతుంది. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు ప్రభుత్వం వచ్చిన తర్వాత మంగళం పాడింది. నమస్తే తెలంగాణ విజిట్‌లో భాగంగా అమరగిరి గ్రామంలో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయి.అమలు కానీ జీరో కరెంటు బిల్లు :కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన గృహజ్యోతి పథకం అమరగిరిలో అమలు కావడం లేదు. ముఖ్యంగా 62 చెంచు కుటుంబాలు ఉన్న కాలనీలో చెంచులు కరెంటు బిల్లులు కట్టడం లేదని గత మంగళవారం నుంచి శనివారం వరకు చెంచు కుటుంబాలకు చెందిన విద్యుత్ కనెక్షన్లను తొలగించారు. దీంతో చెంచు గూడెం మొత్తం నాలుగు రోజులు చీకట్లో మగ్గింది.కొద్ది మందికి మాత్రమే రైతు భరోసా..గ్రామంలోని 22 ఎకరాలకు 12 మంది రైతులు యజమానులుగా ఉంటే అందులో 11 మంది రైతులకు మాత్రమే రైతు భరోసా పడింది. అలాగే కొన్ని తరాల నుంచి 62 చెంచు కుటుంబాలు 360 ఎకరాలలో పోడు చేసుకుని జీవనం గడుపుతున్నా ఎన్నోసార్లు పోడు భూముల పట్టాల కోసం అధికారులకు దరఖాస్తు అందజేసిన కేవలం రెండు కుటుంబాలకు ఐదు గంటల భూమి ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుంది.భరోసానివ్వని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా..పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామం లో 12 మంది రైతులు మిగిలిన వారు మొత్తం కూలి పని పై ఆధారపడి బ్రతికే వారే ఉన్నారు. చెంచులు మినాయించి 37 జాబు కార్డులు ఉన్న బీసీ ఎస్సీ కుటుంబాలలో 12 మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా డబ్బులు ఖాతాలలో జమయ్యాయి. మిగిలిన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా భరోసా ఇవ్వలేకపోయింది. అలాగే 62 చెంచు కుటుంబాలకు గత సంవత్సరం నుంచి ఉపాధి హామీ పనులు కూడా కల్పించలేదు. 62 కుటుంబాలలో ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తించలేదు. గ్రామంలో 12 మంది రైతులు మినహాయించి.. గ్రామస్తులు అందరూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులు కానీ కేవలం 12 మందికి మాత్రమే ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింప జేసి మిగిలినవారికి కాంగ్రెస్ ప్రభుత్వం హ్యాండిచ్చింది.ఇందిరమ్మ ఇండ్లు..గ్రామంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా ప్రారంభించలేదు. కనీసం లబ్ధిదారులను కూడా ఎంపిక చేయలేదు. గ్రామంలో పూర్తిస్థాయిలో రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలలోని ఏ ఒక్క పథకం కూడా గ్రామంలో పూర్తిస్థాయిలో అమలు కాలేదు. కనీసం ఏ ఒక్క సంక్షేమ పథకం కూడా 20% కు మించి అమలు కాకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధి ఏపాటిదో తెలుస్తుంది.గ్రామ అధికార పార్టీ నాయకుడు మల్లేష్ మాట్లాడుతూ.. గ్రామంలో పూర్తిస్థాయిలో మా ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకం అమలుకు నోచుకోలేదు. ముఖ్యంగా మా చెంచు కాలనీ సంక్షేమ పథకాలకు దూరంగా ఉంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి చెంచులు అర్హత కలిగిన ఏ ఒక్కరికి పథకం అమలు కాలేదు ఎన్నికల ముందు మా పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఏ గ్యారెంటీ చెంచులకు భరోసానివ్వలేదన్నారు.గ్రామానికి చెందిన జ్యోతి అనే మహిళ మాట్లాడుతూ.. గ్రామంలో మహాలక్ష్మి పథకం అమలు కాలేదని తెలిపారు. గత సంవత్సరం నుంచి ఉపాధి హామీ పనులను కూడా నిర్వహించలేదు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు అర్హత ఉన్న పథకం రాలేదన్నారు.ఏ ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేదు..గ్రామానికి చెందిన మరో యువకుడు అశోక్ మాట్లాడుతూ.. గ్రామంలో గ్రామ సభ పెట్టి పైలెట్ ప్రాజెక్టు కింద అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకం అమలు అవుతుందని తెలిపారు. కానీ పైలెట్ ప్రాజెక్టు కింద మా గ్రామాన్ని ఎంపిక చేసి పూర్తిస్థాయిలో ఏ ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేదు. చెంచులు కరెంటు బిల్లులు కట్టడం లేదని కరెంట్ కనెక్షన్ తీసేసినా.. ఏ ఒక్క అధికారి ప్రజాప్రతినిధులు కూడా పట్టించుకోలేదు.? గృహ జ్యోతి పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతోపాటు కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు చెంచులకు వర్తిస్తాయో..? లేదో..? ప్రభుత్వం సమాధానం చెప్పాలి.

### చేతకాకపోతే గద్దె దిగండి..

# కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డ పాడి రైతులు

**వెల్దండ, నవభూమి :** చేతకాకపోతే గద్దె దిగాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై పాడి రైతులు విరుచుకుపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన పాడి రైతులు బాల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ పెద్దాపూర్ గేటు వద్ద హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. రాత్రింబవళ్లు కష్టపడి అప్పులు చేసి పాలు పోస్తే నాలుగు నెలలుగా పాల బిల్లులు చెల్లించకపోతే ఇలా బ్రతకాలని ప్రశ్నించారు. గతంలో ఏనాడు లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పాడి రైతులు రోడెక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. పాలించే చేతకాకపోతే ఎందుకు ఉండాలని, వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పాడి రైతులు ఆందోళన చేస్తుంటే ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత వివక్ష అని ప్రశ్నించారు. రైతు పక్షపాతి ప్రభుత్వం అని చెప్పుకొని, లేనిపోని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులను మోసగించిందని ఆరోపించారు. వెంటనే పెండింగులో ఉన్న పాల బిల్లును చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు, నాయకులు వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, యాదయ్య, మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.పాల బిల్లులు తగ్గించొద్దని పాలకేంద్రం వద్ద..తెలంగాణ రైతు సంఘం పిలుపు మేరకు పాల ధర తగ్గించి తమను ముంచొద్దని పాడి రైతులు నిరసనకు దిగారు. ప్రభుత్వం మొండి వైఖరివీడి పాడి రైతులకు రూ.4 ప్రోత్సాహకాన్ని ఇవ్వాలని, సెప్టెంబర్, అక్టోబర్ నెలల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఊరుకొండ మండలం రాగూర్ తాండ ఇప్పపహాడ్‌కు చెందిన పాడి రైతులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొండి వైఖరి వీడకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు దిగుతామన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ రైతులను ఇబ్బంది పాలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రైతులకు పాడి రైతులకు చుక్కలు చూపిస్తున్నారని విమర్శించారు. పెండింగ్ బిల్లులు చెల్లించకుండా లీటర్ ధర తగ్గిస్తామని విజయ డైరీ ప్రజలను పాడి రైతులను మోసం చేసేలా ముందుకు సాగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పోరాటాలకు దిక్సూచి మహిళా దినోత్సవం

**గద్వాల నవభూమి :** అసమానతలపై మహిళలు 150ఏళ్ల క్రితమే సా గించిన పోరాట ఫలితమే అంతర్జాతీయ మహి ళా దినోత్సవమని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. కమ్యూనిస్టు పార్టీల ప్రోత్సాహం తో అమెరికా, యూరప్, జర్మనీ వంటి దేశాల్లో మహిళలు నడిపిన ఉద్యమాలు నేటి తరానికి ది క్సూచిగా నిలిచాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఎస్సీ బా లికల హాస్టల్‌లో ఆదివారం నిర్వహించిన సెమి నార్‌లో మల్లు లక్ష్మి ప్రధాన ఉపన్యాసం చేశారు. 1908లో అమెరికాలోని న్యూయార్క్‌లో 15వేల మంది మహిళా కార్మికులు మూకుమ్మడిగా సా గించిన తిరుగుబాటు, వారిపై ప్రభుత్వం సాగిం చిన తుపాకీ కాల్పుల్లో 146 మంది వీరమరణం పొందడం ఆనాటి పోరాటాల స్ఫూర్తిగా 1910లో డెన్మార్క్‌లోని కోపెన్‌హెగన్‌లో జరిగిన రెండవ ఇంటర్నేషనల్ సోషలిస్టు మహిళా కాన్ఫరెన్స్‌లో తీసుకున్న నిర్ణయం మేరకు మార్చి 8న మహిళ ల హక్కుల పోరాట దినంగా, అంతర్జాతీయ మ హిళా దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపా రు. అంతర్జాతీయ గణాంకాల ఆధారంగా స్త్రీ భద్రత విషయంలో 140దేశాలకు భారత్ 126వ స్థానంలో ఉండటం భారతీయ స్త్రీల స్థితిని తెలి యజేస్తుందన్నారు. 'న స్త్రీ స్వాతంత్ర మరహతి' అనే మనువాద సిద్ధాంతాన్ని నరనరాల వంట బట్టించుకున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ కబంధ హ స్తాల నుంచి కాపాడుకునేందుకు స్త్రీలు పోరా టాలకు పునరంకితం కావాలని మహిళా దినోత్స వాన్ని అందుకువేదికగా మలుచుకోవాలని పిలు పునిచ్చారు. కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షు రాలు అరుణజ్యోతి, జిల్లా అధ్యక్షురాలు ఏమేల మ్మ, కార్యదర్శి నర్మద, రాధ ఉన్నారు.

## నిత్యసాధనతో ఉన్నత శిఖరాలకు..

**గద్వాల నవభూమి :** క్రమశిక్షణ, ప్రతిరోజు సాధన చేస్తే ఎంతటి వా రైనా ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవచ్చని డీవైఎస్ వో జితేందర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఇండోర్ స్టేడియం గ్రౌండ్‌లో సీనియర్ కబడ్డీ క్రీడాకారుల ఆధ్వర్యంలో పోలీస్ కృష్ణ, బండి బాలు దాతల సహకారంతో 50 మంది కబడ్డీ క్రీడాకారులకు జర్సీలను అందజేశారు. ఈ సం దర్భంగా జితేందర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి ఉ జ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. జిల్లాలో క్రీడా కారులకు సహాయ సహకారాలు అందించేందు కు దాతలు ముందుకురావడం ఎంతో అభినంద నీయమన్నారు. అలాగే క్రీడాకారులు కోచ్‌లు ఇచ్చే సలహాలు, సూచనలు తప్పకుండా పాటిం చి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో కోచ్ తిరుపతి, రజనీకాంత్, సురేష్, ఫుట్‌బాల్ విజయ్, సర్వేశ్వర్‌రెడ్డి, భాస్క ర్, మోహన్‌బాబు, జిల్లా మున్నూరు కాపు సంఘం కన్వీనర్ కొత్త గణేష్ ఉన్నారు.

## రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో సత్తా చాటిన నారాయణపేట విద్యార్థులు




**మక్తల్, నవభూమి :** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సైక్లింగ్ మౌంటెన్ సైక్లింగ్ పోటీలలో నారాయణపేట జిల్లా విద్యార్థులు సమాన ప్రతి ఒక్కరు వచ్చి గోల్డ్ మెడల్ సాధించడం జరిగిందని నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. గోపాలం అన్నారు.ఇవాళ ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7 నుండి 9 వరకు రంగారెడ్డి జిల్లా కోహెడ అడవుల్లో జరిగిన తొమ్మిదవ రాష్ట్రస్థాయి మౌంటెన్స్ సైక్లింగ్ పోటీలలో, రాష్ట్ర నలుమూలల నుండి 242 మంది బాలబాలికలు పాల్గొనడం జరిగిందన్నారు. ఈ పోటీలలో నారాయణపేట జిల్లా నుండి 37 మంది బాలబాలికలు పాల్గొని, రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలలో అసమాన క్రీడాకా నైపుణ్యతను ప్రదర్శించడం జరిగిందని పేర్కొన్నారు.అనూషకు గోల్డ్ మెడల్..18 సంవత్సరాల లోపు జూనియర్ మహిళా విభాగంలో 10 కిలోమీటర్ల మౌంటెన్ సైక్లింగ్ పోటీల్లో నర్వ మండలం రాయకోడ గ్రామానికి చెందిన టి అనూష గోల్డ్ మెడల్ సాధించడం జరిగిందన్నారు. గోల్డ్ మెడల్ సాధించిన అనూష ఈనెల 28 నుండి 31 వరకు హర్యానా రాష్ట్రంలో పంచకులు అడవుల్లో జరుగు జాతీయ స్థాయి మౌంటెన్ పోటీల లో పాల్గొంటుందని.. అలాగే 16 సంవత్సరాల లోపు సైక్లింగ్ పోటీల్లో త్రివేణి నాలుగవ స్థానం, పల్లవి ఏడో స్థానం, రాఘవేంద్ర పదవ స్థానం, శ్రీపాద 16వ స్థానం సాధించడం జరిగిందన్నారు.

# కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి



**పెంట్లవెల్లి, నవభూమి :** కాంగ్రెస్ ప్రభు త్వరలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతోందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వెన్నచెర్ల నుంచి గన్యాగుల వరకు రూ.3.4కోట్లతో బీటీ రోడ్డు, వెన్న చెర్లలో రూ.50 లక్షలతో అంతర్గత సీసీరోడ్లు, సీఆర్‌ఆర్ నిధుల నుంచి రూ.3.40 కోట్లతో ఆదిరాల నుంచి ముష్టిపల్లి వరకు బీటీ రోడ్డు అలాగే గ్రామంలో ఈజీఎస్ ద్వారా సీసీరోడ్డు నిర్మాణం, కొత్త యాపట్లలో రూ.2.95కోట్లతో 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు అ లాగే చంద్రబండతండాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మంత్రి శం కుస్థాపన చేశారు. అలాగే సాతాపూర్‌లో 200మంది రైతులకు మం త్రి జూపల్లి ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకా లకు వర్తింపజేస్తామని స్పష్టం చేశారు. ఈ నెలాఖరు వరకు రైతు భరోసా పథకం ద్వారా రైతులకు బ్యాంక్‌ఖాతాలో డబ్బులు జమ చేస్తామని తెలిపారు. అదేవిధంగా జగన్నాథపురం గ్రామంలో వీరాం జనేయస్వామి ఆలయంలో జరిగిన ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో మంత్రి పాల్గొని పూజలు చేశారు. సాతాపూర్‌లో బీఆర్ఎస్ కార్య కర్తలు 30మంది మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పా ర్టీలో చేరారు. పెంట్లవెల్లి మండలంలోని జటప్రోలు గ్రామంలో వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. త్వరలో జటప్రోలు గ్రామంలో రూ.150 కోట్లతో ఇంటిగ్రేడ్ పాఠశాల నిర్మాణం చేపడతామని మంత్రి తెలి పారు. కార్యక్రమంలో టీపీ సీసీ సభ్యుడు చింతలపల్లి జగదీశ్వర్‌రావు, ఎంపీపీ మాజీ సభ్యులు మురళీధర్, ప్రతాప్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ విష్ణు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మామిడికి రక్షణ కవచం



**పెబ్బేరు నవభూమి :** ఇటీవల కాలంలో మామిడి రైతులను తెగుళ్ల బెడద తీవ్రంగా వేధిస్తోంది. మామాడి కాయల కు నల్లతామర, పండు ఈగ, తేనె మంచు, మసి తెగులు, బంక తెగుళ్ల నుంచి కాయలను కాపాడుకునేందుకు రక్షణ కవర్లు కడుతున్నారు. మామిడి కాయలు నిమ్మకాయ సైజులు వచ్చినప్పుడు కవర్లను కట్టాలి. కవర్లు తొడిగిన మామిడి కాయలు 70 రోజుల తర్వాత నాణ్యతగా దిగుబడి వస్తున్నాయి. నిల్వ, రవాణ సందర్భాల్లో తొందరగా పాడవకుండా ఉంటాయి. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి గిరాకీ ఉండటంతో అధిక ధర వస్తుంది. కవర్లు కట్టిన తర్వాత ఏ కాయలు ఎప్పుడు కోతకు వస్తాయి అనేది గుర్తు పట్టుకునేందుకు కవర్లపై గుర్తులు వేసుకోవాలి. దీంతో ఉద్యాన శాఖ అధికారులు 50 శాతం రాయితీతో కవర్లు అందిస్తోంది. ఒక్కొక్క కవరు ధర రూ.2.25 ఉంటుంది. ఎకరాకు 4 వేల నుంచి 8 వేల కవర్లు అందిస్తోంది. రైతులు పట్టాపాస్‌బుక్ జిరాక్స్, ఆధార్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, పాస్ పోర్టు సైజు ఫొటో, దరఖాస్తు ఫారం ఉద్యాన శాఖ అధికారులకు అందజేయాలి. జిల్లా వ్యా ప్తంగా 14వేల ఎకరాల్లో మామిడి తోటలు ఉన్న ట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటి వరకు రైతులకు జిల్లా వ్యాప్తంగా 5.50 లక్షల కవర్లను అందించగా, 3.60 లక్షల కవర్లు కావాలని కంపెనీ అధికారులను కోరినట్లు ఉద్యానశాఖ అధికారులు తెలియజేస్తున్నారు.రైతుల ప్రయోజనాల కోసమే.. జిల్లా వ్యాప్తంగా మామిడి తోటలు సాగు చేస్తున్న రైతులు మామిడి కాయలను కాపా డుకునేందుకు సబ్సిడీపై కవర్లను అందిస్తున్నాం. మామిడి కాయలకు కవర్లను తొడిగించడంతో కాయలు నాణ్యతగా ఉంటాయి. దీంతో మార్కెట్లో మంచి డిమాండ్ ఉంటుంది.

# కల్వకుర్తికి వంద పడకల ఆసుపత్రి

**కల్వకుర్తి, నవభూమి :** నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియో జకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 100 పడకల ఆస్పత్రిని మంజూరు చేసింది. ఆసుపత్రి నిర్మాణం కోసం రూ.45.50 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. టెండరు ప్రక్రియ ప్రారం భమైంది. దీంతో కల్వకుర్తి ప్రాంత ప్రజల చిరకాల కల సాకారం కానుంది. ప్రస్తుతం ఉన్న సీహెచ్‌సీని ఎంసీహెచ్(మాతా శిశు సంరక్షణ కేంద్రంగా) మార్చనున్నారు. కల్వకుర్తి మూడు జాతీయ రహదారులకు కేంద్ర బిందువు గా ఉండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రమాదాల్లో గాయ పడ్డ వారికి మెరుగైన వైద్యం అందుబాటులో లేకపోవడంతో హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. వంద పడకల ఆసుపత్రిని ప్రభుత్వం మంజూరు చేయడంతో మెరుగైన వైద్యం కోసం ఇతర ప్రాంతా లకు వెళ్లే పరిస్థితి ఉండదని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.మెరుగైన వైద్య సేవలందిస్తాం ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ సహకారంతో వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేయించాం. గతంలో కేవలం హడావిడిగా హామీలకే పరిమితమైన వంద పడకల ఆసుపత్రి మన ప్రాంత వాసి అయిన సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో కల సాకారం కానుంది.

